

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సోమిరెడ్డి అవినీతితో రైతుల కంట కన్నీరు

**సోమిరెడ్డి అవినీతితో రైతుల కంట కన్నీరు**
**టిడిపి నిర్లక్ష్యం వల్లే యాష్ పాండ్‌కు గండి**
**తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** సోమిరెడ్డి ఆయన కొడుకు ధనదాహానికి యాష్ పాండ్‌కు గండిపడి రైతల పొలాలు సర్వనాశనం అయ్యాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమిరెడ్డి 2019 ఎన్నికలకు ముందు యాష్ పాండ్ టెండర్లు పిలిపించి, కాంట్రాక్ట్ చేసుకొని, కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు దండుకొని రైతుల ప్రయోజనాలను విస్మరించాడన్నారు. యాష్ పాండ్ ప్రమాదానికి బూడిద పూడిక తీత పనులకు సోమిరెడ్డి అడ్డంకి సృష్టించడమే కారణమని విమర్శించారు. సోమిరెడ్డి ఆయన కొడుకు నెలకు 16 బల్కర్ల ద్వారా ఫ్లై యాష్ అక్రమ రవాణా చేస్తూ, నెలకు 16 లక్షలు గడిస్తున్నాడని ధ్వజమెత్తారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు సర్వేపల్లి ప్రజల క్షేమం కోసం, సంచులు తీసుకొని తిరగడం మానుకోవాలని హితవు పలికారు. సోమిరెడ్డికి తల పనిచేయడం లేదని ధ్వజమెత్తారు. యాష్ పాండ్ ఘటనకు సంబంధించి ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూముల నష్టపోయిన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వడంలో కూడా జాప్యం జరుగుతుందని జెన్కో ఎండీలుగా పనిచేసిన వారికి అనేక సార్లు ఈ విషయాన్ని తీసుకుని వెళ్లిన వారి వాటాను మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. నష్టపోయిన మత్స్యకారులు, రైతుల పక్షాన నిలబడి తాము రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యలయంలో ప్రజాధర్బార్‌లో వినతులు స్వీకరించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు (వైద్యం), ఆగష్టు5, ప్రభాత వార్త :** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యలయంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, టీడీపీ జాతియ ఉపాధ్యక్షుడు బొల్లినేని రామారావులతో కలసి నెల్లూరు పాంర్లమెంట్ టీడీపి ఆధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ సోమవారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలను సంబందిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు

## ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవాలు నిర్వహణ



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ వరకు జిల్లాలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఓ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ఎగ్జిబిషన్, 7న ర్యాలీలు, 8న డ్రాయింగ్, పెయింటింగ్, చర్చా వేదికలు, పోస్టర్ మ్యాకింగ్, జింగిల్స్ రూపొందించడం పై పోటీలు నిర్వహించడం, 9న సాంస్కృతిక కార్యక్రమాలు, 10న స్వాతంత్ర్య సమరయోధుడు వివి గిరి జయంతి నిర్వహణ, సాయంకాలపు హారతులు, 11న వారసత్వ నడకలు, 12న క్రీడాపోటీలు , 13న జాతీయ పతాకంతో సెల్ఫీలు దిగుట మొదలగు దేశ సమగ్రత, జాతీయ భావం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇందుకు సంబంధించి విధులు కేటాయించిన ఆయా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలందరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఇతరదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించటం ద్వారా మెండుగా ఉపాది అవకాశాలు




**నెల్లూరు,ఆగస్టు5 ప్రభాతవార్త-విద్య :** ఇతర దేశాల్లో వైద్య విద్యను అభ్యసించటం ద్వారా మెండుగా ఉపాధి అవకాశాలు లబిస్తునాన్నయని న్యూనేతా జీ(జెడ్ఎస్ఆర్) కన్సల్టెన్సీ నిర్వాహకులు జెడ్.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్ధానిక రీజెంట్ భవాని హోటల్‌లో బెలారుస్ దశం లో గోమెల్ స్టేట్ మెడికల్ యూనివరిశ్టీల్లో ఎంబిబిఎస్ ఉన్నత చదువులపై సెమినార్‌ను హైదరాబాద్‌కు చెందిన మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్, నగరంలోని న్యూనేతాజీ కన్సల్టెటంట్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఇతర దేశాల్లో ఉన్నత చదువులు చదివే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంద న్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న గోమెల్‌స్టేట్ మెడికల్ యూనిర్శిటీ ఫారిన్ స్టూడెంట్ ప్యాకల్టీ డీన్ యాండ్రీ కరమషా మాట్లాడుతు తమ యూనివరి శ్టీ ప్రభుత్వ యూనిరి శ్టీ కావటం వలన ఎన్ఎంసీ అన్నీ నిబందలను పాటించటం జరుగుతుందన్నారు. పూర్తి వైద్యవిద్యను అందించటం జరుగుతుందన్నారు. ఈ డిగ్రీ కి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందని, ముక్యంగా జర్మనీ, నెదర్లాండ్స్, యొకే, ఇటలీ తదితర దేశాల్లో ఉపాది లబిస్తుందన్నారు. మెడికోఅబ్రాడ్ కన్సల్టెంట్ మేనేజింగ్ పాట్నర్ వి.రాజారామ్ మాటాల్డుతు విదేశీ చదువులకు కావాల్సిన అర్హత, అయ్యే ఖర్చు, తదితర వివరాలను వెల్లడించారు. కేవలం 35లక్షలతో ఎంబిబిఎస్‌ను పూర్తిచేయవచ్చన్నారు. తమ ద్వారా వెల్లిన విద్యార్ధులకు నూటికి నూరుశాతం భద్రత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రాంతి స్కూల్ అన్వర్‌బాషా, ఇతరపాటశాలల కరస్పాండెంట్స్, విద్యార్ధులు,

## ప్రతి రోజూ ట్రాఫిక్ పరిస్థితి ఇదే..!




**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో నాగవరపమ్మ గుడి సమీపంలో సిమెంట్, ఇతర వ్యాపారస్తులు వేళాపాళలు పాటించకుండా అన్‌లోడింగ్ కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రతి రోజూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికే వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి మరమ్మతుల కారణంగా బుచ్చి వైపు వెళ్లే వాహనాలు, బుచ్చి నుంచి వచ్చే వాహనాలు కోవూరు మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలోని వ్యాపారస్తులు సరైన వేళలు పాటించకుండా సిమెంట్, కర్రలు, నాపరాళ్లను అన్‌లోడింగ్ కార్యక్రమం చేపట్టడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ విషయంలో కోవూరు పోలీస్ శాఖ స్పందించి వ్యాపారస్తులకు సరైన వేళలు అన్‌లోడింగ్ చేసేందుకు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కావలి ఎమ్మెల్యే కావ్యను సత్కరించిన అల్లూరు తహాశీల్దార్



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని అల్లూరు తహాశీల్దార్ ఎ.లక్ష్మినారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన అల్లూరు తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టి కావలి ముసునూరులోని ఎమ్మెల్యే నివాసానికి తరలివెళ్లారు. ఎమ్మెల్యే కావ్యను దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు. అంకితభావంతో, చిత్తశుద్దితో బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. విధి నిర్వహణలో ప్రజల ప్రశంసలు అందుకోవాలన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఫిర్యాదుల వెల్లువ



**నెల్లూరు క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం అడిషనల్ ఎస్పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్‌పి క్రైమ్స్ ఏవిఆర్‌పిబి ప్రసాద్‌లు జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో నెల్లూరు పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళను అనధికారికంగా గుర్తు తెలియని వ్యక్తులు యాప్ ద్వారా లోన్ తీసుకొని ఇబ్బంది పెడుతున్నారని వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. పరమేశ్వరి నగర్‌కు చెందిన మహిళ కార్తీక్ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకొని ఇప్పుడు చట్ట పరమైన వివాహానికి అంగీకరించడం లేదని, అతను ఇబ్బందులు పెడుతూ, బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఉదయగిరి పరిధిలోని కృష్ణారెడ్డి పాలెంకి చెందిన చెంచు రెడ్డి అను వ్యక్తి పొలంలో పసుపును పండించి గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన వారాహి స్పైసెస్, కో వారికి 8 లక్షలకు అమ్మగా, కంపెనీ వారు నగదు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, విచారించి న్యాయం చేయాలని విన్నవించారు. కుటుంబ తగాదాల కారణంగా భర్త వేధింపులకు గురి చేస్తూ, తన పిల్లలనడు తీసుకొని వెళ్లిపోయాడని, విచారించి న్యాయం చేయాలని కోటమిట్టకు చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. అదే విధంగా తన పిల్లలను పట్టించుకోవడం లేదని మరో మహిళా ఫిర్యాదు చేశారు. నెల్లూరు నగరానికి చెందిన ఒక ఎన్‌జిఓ ట్రస్ట్‌నకు జరోదా తివారీ గ్రూప్స్ ద్వారా 12 కోట్లు విరాళాలు విప్పిస్తామని శ్రీనివాసులు, సాయి, అభినవ్, హరీష్ రెడ్డి అనువారు మాయమాటలు చెప్పి ప్రాసెసింగ్ చార్జీల కింద 18 లక్షల నగదు కట్టించుకొని ఎటువంటి విరాళాలు విప్పించకపోగా, తప్పుడు కేసులు పెడుతున్నట్లు ఫిర్యాదు చేసారు. విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పి తెలిపారు. ఈ పరిష్కార వేధిక కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ డిఎస్‌పి సాయినాథ్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలోగా ప్రజా సమస్యలను పరిష్కరించండి-అదనపు కమిషనర్ శర్మద



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్బంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనధికార కట్టడములు, కాలువల పూడికలు, ఆస్తి పన్నులకు సంబంధించిన అంశాలపై ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలపు సమస్యలను అధిగమించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని సూచించారు. గత వారం అందుకున్న 54 విజ్ఞప్తులలో 41 ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించామని. పెండింగ్లో ఉన్న 13 ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి ఈ వారంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ -5, టౌన్ ప్లానింగ్ -12, పబ్లిక్ హెల్త్-3, ఎస్టాబ్లిష్మెంట్ -1, మొత్తం 21 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, సిటీ ప్లానర్ దేవి కుమారీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయత్తుల్లా, టి.పి.ఆర్.ఓ.ప్రసాద్, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో రావూస్ విద్యార్ధుల విజయం



**నెల్లూరు,ఆగస్టు5, ప్రభాతవార్త-విద్య :** విక్రమసింహపురి యూనిర్శిటి విడుదలచేసిన డిగ్రీ నాల్గవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్ధానిక రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్ధులు ఉత్తమ ఫలితాలు సాదించి సతా _చాటారు. బిఎస్సీ ఎమ్మెస్సీఎస్ లో ఎస్‌కె.సుఫీయా 98శాతం, బిఎస్సీ ఎల్ఎస్‌లో కే.మేఘన 98శాతం, బిసిఏ విభాగంలో ఎండి ఫిజ్జాఫాతిమా 96శాతం, బిబిఏ లో సాక్షికుమారి ,శ్రీపల్‌జైన్96శాతం, బికాం సిఏలో ఎస్‌కే సుమయ 92శాతం సాదించి సత్తా చాటారు. ఈ సందర్బంగా అత్యధిక మార్కులు సాదించిన విద్యార్ధులకు అబినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా విద్యాసంస్దల డైరెక్టర్ వై.శివసంకేత్ పాల్గొని విద్యార్ధులకు పుష్పగుచ్చాలు అందించి అబినందించారు. ఈ సందర్బంగా ఆయన ఆట్లాడుతు యూనివర్శిటీ పరిదిలో తమ విద్యార్ధులు అన్నీ విబాగాల్లో మంచి మార్కులు సాదించటం సంతోషంగా ఉందన్నారు. అలాగే తమ విదా ్యర్ధులకు విద్య అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఇప్పటికే అనేక ఉద్యోగమేళాలు నిర్వహించి ఉపాది అవకాశాలు కల్పించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివారెడ్డి, డీన్ సుందర్, షరీఫ్ తదితరులు పాల్గొ ్న్నారు.

## కావలి ఎమ్మెల్యే సత్కరించిన కావలి తహాశీల్దార్ శ్రావణ్‌కుమార్



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కావలి తహాశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.శ్రావణ్‌కుమార్ ముసునూరు లోని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కావ్య కోరారు.

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని నిరసన



**సైదాపురం, ఆగష్టు5, ప్రభాతవార్త :** సకాలంలో వైద్య సేవలు అందక ఆదివారం గుండెపోటుతో మృతిచెందిన మల్లారపు వీరరాఘవయ్య(49) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్, అఖిల భారత రైతు కూలీ సంఘం, ప్రజా సంఘాలు సోమవారం సైదాపురంలోని రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. దీంతో కొంత సేపు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే తహశీల్దార్ టి.ప్రవీన్‌కుమార్, రాపూరు సీఐ విజయకృష్ణ, నిరసన దారుల వద్దకు చేరుకుని చర్చలు జరిపారు. దీంతో తక్షణ సహాయం నిమిత్తం మృతుని కుటుంబానికి 2 ఎకరాల భూమి, 5 సెంట్లు స్థలం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇస్తామని తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ హామీ ఇవ్వడంతో ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. అలాగే మృతుని కుటుంబానికి ఉద్యోగం, ఆర్థిక సహాయం విషయమై ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అదే విధంగా జరిగిన సంఘటనపై డీఎంహెచ్ఓ పెంచలయ్య ఆరోగ్య కేంద్రానికి చేరుకుని విచారణ నిర్వహించారు. మృతుకి కారకులైన వారిపై పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ పెంచలయ్య తెలిపారు.

## కళాకారులకు ఇచ్చిన స్థలాలకు హద్దులు చూపండి



**బుచ్చి ఆగష్టు 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని రామచంద్రాపురంలో కళాకారులకు ఇచ్చిన స్దలాలకు హద్దులు చూపించమంటు కళాకారులు చెన్నారెడ్డి గోపాల్‌రెడ్డి, మన్నెపల్లి కృష్ణయ్య, చెన్నారెడ్డి శ్రీదర్‌రెడ్డి సోమవారం డిప్యూటి తహసిల్దారుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు జిల్లా కలెక్టర్ రాజు ఉన్న సమయంలో అక్షర జ్యోతి కార్యక్రమంలో పనిచేసిన కళాకారులకు ఇండ్ల స్దలాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. సంగం, బుచ్చి, దగదర్తి గ్రామాలకు చెందిన కళాకారులకు రామచంద్రాపురంలో ఇండ్ల స్దలాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఆ సమయంలో స్దలాలు ఇచ్చిన ప్రాంతం అడవి లాగా ఉన్నిందని నివాసయోగ్యంగా లేదని వారు వివరించారు. అడవి లాగా ఉన్న ప్రాంతానికి వెళ్ళ లేక పోయామని వారు తెలిపారు. గత కొంత కాలంగా ఆ స్దలాలు నివాస యోగ్యంగా ఉండడం ,మా పిల్లలు పెద్దవారు వారికి వివాహాలు అయి అందరం చిన్నచిన్న ఇండ్లలో నివాసాలు ఉంటున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన స్దలాలకు హద్దులు చూపిస్తు అక్కడ ఇండ్లు కట్టుకుంటామని వారు పేర్కున్నారు. కళాకారుల కాలనీకి ఎన్‌టిఆర్ కాలనీ అని నామకరణం కూడా చేయడం జరిగిందని వారు వివరించారు. శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, అధికారులు స్పందించి మా స్దలాలకు హద్దులు చూపించమని వారు అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

## తల్లిపాలు బిడ్డకు వరం - సిడిపిఒ సునీలత



**ఆత్మకూరు,ఆగస్ట్5,ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు వరం అని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని టెక్కే అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ పర్యవేక్షణలో కార్యకర్తలు ఎం.నారాయణమ్మ, కె.సుజాతమ్మ, ఎం.డి.గుల్జార్‌బేగం, ఎస్.కె.హమీదున్నీసాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సిడిపిఒ పి.సునీలత , డాక్టర్ అస్మ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టాలని, ఇంటివద్ద ప్రసవాలయితే గంటలోపు, సిజేరియన్ అయితే 4గంటల లోపు బిడ్డకు తల్లిపాలు పట్టాలన్నారు. తల్లి పాల గురించి ప్రతి సంవత్సరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహిస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు, కిశోరబాలికలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. తల్లిపాలలో బిడ్డకు అవసరమైన పౌష్టికాహారం లభిస్తుందని అందుకే తల్లి తన బిడ్డకు 6నెలల వరకు తప్పనిసరిగా పాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో కొనసాగించాలన్నారు. ఈవిషయాన్ని ప్రతి తల్లి తెలుసుకొని బిడ్డ ఆరోగ్యానికి సహకరించాలన్నారు. ఆరోగ్యవంతంమైన బిడ్డ దేశానికి మంచి పౌరుడిని అందిస్తుందన్నారు. అందుకు ప్రతి తల్లి తల్లిపాల గురంచి తెలుసుకొని తమ బిడ్డల ఆరోగ్యాన్ని, దేశానికి మంచి భావిభారత పౌరులను అందించాలని కోరారు. చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ అంగన్‌వాడీ కార్యకర్త ఎం.నారాయణమ్మ కుమార్తె శ్రీలక్ష్మి, అల్లుడు శ్రీనివాసులు అంగన్‌వాడీ కేంద్ర చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. నారాయణమ్మ భర్త రమణయ్యనాయుడు జ్ఞాపకార్థం ఆమె కుమార్తె , అల్లుడు లు చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సిడిపిఒ, డాక్టర్ అస్మ, సూపర్‌వైజర్ రత్నమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్‌లు వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎం బీబీజాన్,గర్భవతులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు ఆశవర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తక్షణ కర్తవ్యం



**వింజమూరు,ఆగస్ట్5,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారమే తక్షణ కర్తవ్యంగా భావిస్తూ వింజమూరు నేషనల్ హైవే రహదారి సమీపంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతూ పర్యటించారు. వింజమూరులోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఒక టీదుకాణానికి ఎమ్మెల్యే ఒక సామాన్యుడిలా వెళ్ళి అక ్కడున్న చాయ్ వాలాలతో మాట్లాడుతూ స్థానిక నాయకులతో కలసి సమస్యలు వింటూ వాటి పరిష్కార మార్గాలకు అధికారులకు దిశ నిర్దేశం చేశారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా ఇలా చేయలేదని , ఎప్పుడూ చుట్టుపు చూపుగా కనిపించే వారే ఉండేవారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సురేష్ ప్రతి ఒక్కరితో మమేకమై వారి వద్దకే వెళ్ళి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించడం తమ అదృష్టమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల వెంకట్, సాంబయ్య, పోలయ్య, స్థానిక నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం



**ఇందుకూరుపేట, ఆగష్టు 5, ప్రభాతవార్త :** ఆయా ప్రాంతాల్లో నెలకొన్న నీటి సమస్యను కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసరెడ్డి సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు, నెల్లూరు జిల్లాలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఇందుకూరుపేట మండలంలో ప్రధానంగా ఉన్నటువంటి నీటి సమస్య ఉన్న పంచాయతీలు కుడితిపాలెం, రాముడుపాలెం, గంగపట్నం, మైపాడు, కొరుటూరు కోస్తా తీర ప్రాంతాలలో నీటి ఎద్దడితో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ సమస్యను పరిష్కరించే దిశగా బీజేపీ ముందడుగు వేస్తుందని, ఈ సమస్యపై స్థానిక కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారాన్ని చూపుతామని చెప్పారు. అలాగేకుడితిపాలెం, గంగపట్నం, నర్సాపురం గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందని వచ్చిన వినతుల మేరకు ఆయా లబ్దిదారులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయుటకు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి దృష్టికి, జిల్లా రెవెన్యూ అధికారులకు బీజేపీ తరుపున వినతిపత్రాన్ని సమర్పించి అర్హులైన వారికి కూడా ఇళ్ల స్థలాలను ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మత్స్యకార సెల్ అధ్యక్షులు చెంచంగారి గాంధీ, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నెల్లూరు శ్రీనివాసులు, చేవూరు వెంకటరావు, కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కోసూరు వెంకటరమణయ్య, బీజేపీ కార్యకర్తలు ఓ.మురళి, నక్కా వెంకట రమణయ్య, శరత్, పవన్, ప్రసాద్, మురళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌కె వర్ధంతి వేడుకలు



**వింజమూరు,ఆగస్ట్5,ప్రభాతవార్త :** వింజమూరు మండలం చాకలికొండ ఆర్‌కె ఉన్నతపాఠశాల వ్యవస్థాపకుడు రాధాకృష్ణమూర్తి 6వ వర్ధంతి వేడుకలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో రాధాకృష్ణ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ చాకలికొండలాంటి మారుమూల ప్రాంతంలో 62సంవత్సరాల క్రితం ఉన్నతపాఠశాలను స్థాపించి అనేకమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన వ్యక్త రాధాకృష్ణమూర్తి అన్నారు. గతంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు వివిధరంగాల్లో ఇప్పటికీ రాణిస్తున్నా రన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులే నేడు ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేసి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని అలవరిచారన్నారు. అప్పట్లో సొంత నిధులు వెచ్చించి హాస్టల్ కూడా ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థుల ఆకలి తీర్చిన గొప్ప మహనీయుడన్నారు. పాఠశాలకు సంబంధించిన ఆస్తిని ప్రభుత్వానికి అందజేసిన దాన శీలి అన్నారు. అనంతరం తిథి భోజనం సందర్భంగా విద్యార్థులకు రుచికరమైన భోజనం, స్వీట్లు అందించారు. ఈకార్యక్రమంలో చాకలికొండ సత్యనారాయణ , చెన్నయ్య, కృష్ణారెడ్డి, ఆనంద్, ఉపాధ్యాయులు విజయకుమారి, సురేష్, సీతామహాలక్ష్మి, ప్రమీల, వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, పాఠశాల సిబ్బంది రామిరెడ్డి , గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు తహసిల్దార్‌గా హమీద్



**వింజమూరు,ఆగస్ట్5,ప్రభాతవార్త :** వింజమూరు తహసిల్దార్‌గా షేక్ హహీద్ సోమవారం బాధ్యత లను స్వీకరించారు. ఎన్నికల సమయంలో ప్రకాశం జిల్లా దోర్నాల తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహి ంచి ఎన్నికల అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వింజమూరు తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కృష్ణారెడ్డి బదిలీపై ప్రకాశం జిల్లాకు వెళ్ళారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శిరాజ్, సిబ్బంది తహసిల్దార్‌ను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

## ఎమ్మెల్యేను కలిసిన అపస్మా యూనియన్ నాయకులు



**వింజమూరు,ఆగస్ట్5,ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను నియోజకవర్గంలోని ప్రవేటు పాఠశాలల అపస్మా యూనియన్ నాయకులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. టిడిపి కార్యాలయంలో అపస్మా యూనియన్ నాయకులు కలిసి ప్రవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వింజమూరులోని రవిస్కూలుకు వెళ్ళే ప్రధాన రహదారి వద్ద ట్రాఫిక్ సమస్యతోపాటు టిఫిన్, మాంసం దుకాణాలు ఉండడడంతో దుర్వాసన వెదజల్లుతూ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మాంసం దుకాణాల వద్ద వీధి కుక్కలు అధికసంఖ్యలో ఉండి విద్యార్థులను అనేక దఫాలు గాయపరిచాయన్నారు. పలు సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అపస్మా యూనియన్ అధ్యక్షుడు నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ కె.వి.రత్నం, ట్రెజరర్ శ్రీనివాసులు, మద్దూరు గోపాల్‌రెడ్డి, ఉదయ్‌శంకర్‌రెడ్డి, అంకిరెడ్డి, ఐజాక్, శ్రీనివాసరావ్, మహేష్, విష్ణు, వాసు , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటిది



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటిదని బోగోలు సెక్టార్ సూపర్‌వైజర్ కె.కోటేశ్వరి తెలిపారు. కావలి ప్రాజెక్టు పరిధిలోని బోగోలు మండలంలోని బిజిఎల్ అరుంధతీయవాడ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటేశ్వరి మాట్లాడుతూ బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి మంచి ఆహారం తీసుకుంటూ బిడ్డకు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌యం,ఆశా, ఎంఎస్‌కె,అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా, తల్లులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసి ఎన్నికలకు కూటమి నాయకుల కసరత్తు



**కలువాయి ఆగష్టు 5 ప్రభాతవార్త :** స్కూల్ మేనేజ్‌మెంట్ కమీటి ఎన్నికలు ఈనెల 8 న మండలంలో ఉన్న జడ్‌పి పాఠశాలలు 4,హైస్కూల్ ఒకటి,ఎంపియూపిఎస్ 7,ఎంపిపిఎస్ 53, ఎయిడెడ్ పాఠశాల ఒకటిలో జరగనున్న సందర్భంగా ఇందుకు కలువాయి కూటమి నాయకులు ఎస్ఎంసి కమీటి చైర్మన్ల గెలుపు దిశగా కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా సోమవారం పెంచలకోన ట్రస్టుబోర్డు మాజీ మెంబర్ టిడిపినాయకులు చల్లా రఘురామిరెడ్డి ఆద్వర్యంలో కలువాయిలోని అరుంధతీయ, హరిజనవాడ, తదితర ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలోని నాయ కులు మండల వ్యాప్తంగా ఆశావాహుల గెలుపుకు తీవ్రంగా కృషి చేయడం మొదలు పెట్టారు. రఘురామిరెడ్డితోపాటు బిజెపినాయకులు దండు పెంచలయ్య కూడా ఉన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయికి శ్రావణ మాస పూజలు
## మంగళవారం,శుక్రవారం కాత్యాయిని వ్రతం





**బుచ్చి ఆగష్టు 5 ప్రభాతవార్త :** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో మంగళవారం 6 వ తేది నుండి శ్రావణమాస పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివా సులురెడ్డి తెలిపారు. ప్రతి మంగళవారం కాత్యాయిని వ్రతం నిర్వ హించనున్నట్లు తెలి పారు. కాత్యాయిని వ్రతం చేయడం వలన వివాహ ప్రయత్నం చేయుచున్న వధూవరులకు జాతక రిత్యా కుజదోషం, కాల సర్ప దోషాలు, తొలగిపోయి ఉత్తమమైన వివాహం జరుగుతుందని అన్నారు. ఆయు రారోగ్యాలకోసం అన్యోన్య దాంపత్యం కోసం ఆయొక్క కాత్యాయిని వ్రతం ఆచరిస్తే సకల శుభాలు కలుగు తాయని చెప్పారు. కాత్యాయిని వ్రతంలో పాల్గొనే వారు 5 వందల రూపాయలు టిక్కెట్టు పొం దాలని అన్నారు. పూర్తి వివరాలకు 9491000734 నెంబర్ లేదా 08622,293668కు ఫోన్ చేసి సంప్ర దించాలని అన్నారు.శ్రావణ మాసంలో శ్రీకామాక్షితాయి అమ్మవారికి పూలంగిసేవ అత్యంత వైభవంగా జరుగుతుందని భక్తులు ఈ పూజలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

కలువాయి ఆగష్టు 5 ప్రభా తవార్త తల్లిపాల వారోత్సవాలు అవగాహనపై ర్యాలీ కార్యక్ర మా న్ని ఐసిడిఎస్ సూపర్‌వైజ ర్, రాజేశ్వరీ, పద్మ సిబ్బంది సోమ వారం ప్రారంభించారు.స్ధానిక త´హసిల్దారు కార్యాలయం ఆవరణంలో తల్లిపాల వారోత్సవాల ఆవశ్యకతనుగురించి వివరించారు. ర్యాలీ నిర్వహించారు.డిప్యూటి తహసిల్దారు వెంకటేశ్వరరావు, ఎంఇఒ 2 శేషగిరిరావు,టి .రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు సిబ్బంది పాల్గోన్నారు.

## యూపీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి

నెల్లూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే ఖాద´ర్‌వల్లి రామాలయం వీధి యూపీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా అడల్ట్ బీసీజీ వ్యా క్సినేషన్ కార్యక్రమం ఏ విధంగా జరుగు తుందో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అదే విధంగా లెప్రసీ కేస్ డిడక్షన్ క్యాంపెయిన్‌ని కూడా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగింది. దీనికి సంబంధించి యూపీహెచ్‌సీ స్టాఫ్‌కి కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ యు.వేణుగోపాల్, టీబీహెచ్‌బీ హిమధర్, యూపీహెచ్ఎస్సీ వైద్యాధికారి సింధూర, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు

కందుకూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు టీజీ భరత్ జన్మదిన వేడుకలు కందుకూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేసి మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి రాజా, ఇస్కాల సురేంద్ర, ఇస్కాల మధు, నల్లమల్లి వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఘన సత్కారం

కందుకూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త కందుకూరులోని వెంగమాంబ ఫంక్షన్ మాల్‌లో ఆదివారం రాత్రి సందడి సందడిగా స్నేహితుల దినోత్సవ వేడుకలు జరిగాయి. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిసి చదువుకున్న వారంతా(1990-91 పదో తరగతి బ్యాచ్) కార్యక్రమం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి, ఒకరినొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చదువుకునే రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు. నాగేశ్వరరావు, చిన్న నాటి స్నేహితులను పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాల్య మిత్రులను ఒకే సారి కలుసుకోవడం, పాత జ్ఞాపకాలను గుర్తు తెలచ్చుకోవడం సంతోషంగా ఉందంటూ మురిసిపోయారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మొహమాట పడకుండా తన దగ్గరకు రావొచ్చని ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తానని మిత్రులకు మాట ఇచ్చారు. ఎమ్మెల్యే స్నేహితులందరూ తమ కుటుంబాలతో కలిసి వచ్చి పరిచయం చేసుకోవడంతో పాటు చివరిలో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు.

# కావలి పట్టణానికి ట్రాఫిక్ కష్టాలు తీరేదెన్నడు !

**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలు సంభవించకుండా ప్రజల రాకపోకలు సజావుగా జరగాలని పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు కావలి పట్టణంలో బేఖాతర్ అవుతున్నాయి. ఎంతో మంది ఈ జిల్లాకు ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టడం ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తున్నామంటూ పదేపదే చెప్పి పోవడం తప్ప సమస్య మాత్రం జఠిలమవుతుందే తప్ప పరిష్కారం కావడం లేదు. కావలి పట్టణ ట్రంకురోడ్డు, అనుసంధానంగా వున్న రోడ్ల ట్రాఫిక్ సమస్యతో నిత్యం ప్రజలు సతమతమవుతున్నారు. రోడ్లన్ని కుంచించుకొనిపోవడంతో ట్రాఫిక్ సమస్య కావలి పట్టణంలో తీవ్రతరమైంది. ట్రంకురోడ్డులోనే డిఎస్పీ కార్యాలయం, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వున్నప్పటికీ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో పోలీసులు ఘోరంగా వైఫల్యం చెందారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కావలి ట్రంకురోడ్డులో ట్రాఫిక్ సమస్య అంతా ఒక కిలోమీటరు లోపలే వుంది. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్, బిపిఎస్ సెంటర్, డిఎస్పీ కార్యాలయం, కోర్టు సెంటర్, ఓవర్ బ్రిడ్జి సెంటర్, ఆర్టీసి బస్టాండ్ సెంటర్లలోనే నిత్యం ట్రాఫిక్ సమస్య బాగా ఎక్కువగా వుంది. కావలి పట్టణంలో ఒకటిన్నర లక్ష జనాభా పైచిలుకు రాకపోకలు సాగిస్తున్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చిపోయే వారు సంఖ్య చెప్పనలవి కాదు. ఇటువంటి పరిస్థితులలో ట్రాఫిక్‌పై పెద్దపీట వేయడంలో పోలీసులు వైఫల్యం చెందారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలలో ఈ సెంటర్లలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వుంటుంది. విద్యార్థులు రాకపోకలు సాగించాలన్నా, ద్విచక్రవాహనాలు, కార్లు, విపరీతమైన ఆటోలతో ఈ సెంటర్లు బిజీబిజీగా మారడంతో భయం గుప్పెట్లో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఏ నిమిషంలో ఎటువంటి ప్రమాదాలు సంభవిస్తాయోనన్న భయం కావలిని పట్టిపీడుస్తుంది. మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహిస్తున్నారే తప్ప ట్రాఫిక్ సమస్యను తీర్చాలన్న ఆలోచనలో లేరని ప్రజలు విమర్శిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిలు పట్టణ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కావలి ప్రజానీకం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది.





# రూ.40కోట్లు భూ కుంభకోణంపై విచారణ జరిపించండి

**- కలెక్టర్‌కు ఎమ్మెల్యే సోమిరెడ్డి విజ్ఞప్తి**

**మనుబోలు, ఆగష్టు 5, ప్రభాతవార్త :** చెన్నై-కలకత్తా జాతీయ రహదారి పక్కన పోర్టు రోడ్డు వద్ద ఉన్న రూ.40కోట్లు విలువ చేసే విలువైన భూముల పైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనుచరుడు చందలూరు శ్రీనివాసులు కబ్జా చేసిన భూములపై విచారణ జరిపించాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే చెన్నై నుంచి కుటుంబ సమేతంగా నెల్లూరు వెళ్తూ కొమ్మలపూడి రైతుల విజ్ఞప్తి మేరకు కొమ్మలపూడి హైవే వద్ద ఆగారు. ఈ సందర్భంగా హైవే పక్కన గ్రామంలో చందలూరు శ్రీనివాసులు భూకబ్జా గురించి కథలు కథలుగా సోమిరెడ్డికి ఆ గ్రామస్తులు చెప్పారు. కొమ్మలపూడి గ్రామంలో 672 సర్వే నెంబరులో బీసీలకు ఇచ్చిన 2.30ఎకరాలు చందలూరు శ్రీనివాసులు ఆక్రమించుకుని జామాయిల్ సాగు చేస్తున్నాడని తెలిపారు. అలాగే హైవేలో సర్వేనెంబరు 23/2లో 11ఎకరాలులో 3 ఎకరాలు జగనన్న లేఅవుట్‌కు ప్లాట్లు కేటాయించగా 8 ఎకరాలు చందలూరు శ్రీనివాసులు తన భార్య, కొడుకు పేరుతో విలువైన భూములు కబ్జా చేశాడని రైతులు సోమిరెడ్డికి తెలిపారు. అలాగే పోర్టు రోడ్డు వద్ద 333 సర్వే నెంబరులో 3 ఎకరాలు తన భార్య భారతి, కొడుకు నితీష్ పేరుతో దొంగపట్టాలు తెచ్చుకుని బ్యాంకుల్లో భారీగా రుణాలు తెచ్చాడని తెలిపారు. వీటిపైన సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద భారీ స్కామ్ కలెక్టర్ స్పందించి విచారణ జరపాలని ఈ భూముల్లో ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. రాబోవు రోజుల్లో ఇలాంటి భూ కుంభకోణాలు ఎన్ని చూడాల్సి వస్తుందోనని దీనికి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏ సమాధానం చెప్తారని నిలదీశారు. దీనిపై కూడా చంద్రమోహన్‌రెడ్డి కబ్జా చేశాడని గోవర్ధన్‌రెడ్డి ఆరోపిస్తాడని తెలిపారు. ఈ సందర్భంగా ఈ భూ కుంభ కోణాన్ని భయటపెట్టిన డిప్యూటీ తహశీల్దార్ కొండూరు శివప్రసాద్‌ను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభినందించారు. ముందుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి రైతులు భూములను చూపించారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షులు గాలి రామ కృష్ణారెడ్డి, కొమ్మలపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెమాల ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కందల పెంచలయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు రామకృష్ణయ్య, మాజీ సర్పంచ్ వెందోటి భాస్కర్‌రెడ్డి, ఉడతా హరయ్య, ఉడతా రఘురామయ్య, గుమ్మా శ్రీనివాసులు, గుండాల రమేష్, కుదురు రఘురామయ్య, దార్ల నాగేంద్ర, సర్వేయర్ ఎన్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సచివాలయ సంఘ ఉపాధ్యక్షులుగా టి.మోహన్‌రావు



**వెంకటాచలం ఆగస్టు 5 ప్రభాతవార్త** రాష్ట్ర వార్డు, సచివాలయ, ఉద్యోగుల సమాఖ్య సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుమ్మతాటి మోహన్‌రావును నియమించారు. సోమవారం విజయవాడలో జరిగిన నియామ కంలో నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం మండలంలోని ఎగువమిట్ట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న తుమ్మతాటి మోహన్‌రావును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. జిల్లాలోని వార్డు, సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మోహన్‌రావు తెలిపారు. దీంతో పలువురు సహచర ఉద్యోగుల శిబ్బంది మోహన్‌రావును అబీనందించి శుభాక్షాంక్షలు తెలిపారు.

## దగదర్తి జూనియర్ కాలేజికి ప్రహరీ గోడ ఏర్పాటుకు కృషి



**దగదర్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలోని జూనియర్ కాలేజికి ప్రహరీ గోడ ఏర్పాటుకు కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి భాను, మాలేపాటి సుధాకర్‌లు తెలిపారు. దగదర్తి జూనియర్ కాలేజిని సోమవారం వారు పరిశీలించారు. కాలేజి గ్రౌండ్‌లో ముళ్ల చెట్లు, పిచ్చి చెట్టు విపరీతంగా పెరిగి వుండటాన్ని గమనించారు. దీంతో క్రిమికీటకాల బెడద ఎక్కువుగా వుంటుందని వారు తెలిపారు. వెంటనే వారు జెసిబిని తెప్పించి స్థలాన్ని శుభ్రం చేయించారు. త్వరలో కాలేజి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటుకు పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాల వలన అనేక ఉపయోగాలు



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** వ్యవసాయంలో పంట కోత ప్రయోగాలు చేపట్టడం వలన సరాసరి దిగుబడి ఎంతమేర వస్తుందనే అంచనా వేసేందుకు వీలు కలుగుతుందని ఏఎస్‌వో చంద్రశేఖర్ అన్నారు. కోవూరులోని రైతు భరోసా కేంద్ర సమావేశ మందిరంలో సోమవారం వ్యవసాయ సహాయకులకు పంట కోత ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంటకోత ప్రయోగాలను పారదర్శకంగా చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతిలు పలు సూచనలు చేశారు.

## బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** బాల్య వివాహాలు చేయడం వలన అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్ఆర్ కాలనీ ప్రాంతంలో బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు ప్రోత్సహించినా, జరిపినా చట్టరీత్యా నేరమన్నారు. ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన భవిష్యత్తులో ఆడపిల్లలకు అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కనీస వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వరద బాధిత సహాయార్థం విరాళాలు సేకరణ



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలో జరిగిన ప్రమాద వరద బాధిత సహాయార్థం సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బజార్ సెంటర్ నుంచి ఆంజనేయ స్వామి గుడి వరకు ప్రజా సంఘాల కార్యకర్తల ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ఇటువంటి వరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరూ మానవతా దృక్పదంతో వారిని ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా రూ. 10 వేలను విరాళంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు శేషయ్య, చాన్‌బాషా, బుజ్జయ్య, ఎస్‌కే బాబు, రత్నమ్మ, సుబ్బారావు, అఫ్రోజ్, సురేష్, వెంకటేష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## తల్లిపాల ద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తి



**గిలకపాడు(రాపూరు), ఆగష్టు5ప్రభాతవార్త** తల్లిపాల ద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వెపినాపి ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం వైద్యాధికారిడాక్టర్ ప్రమీలా రాజకుమారి తెలిపారు. తల్లిపాల వారో త్సవాలలో బాగంగా సోమవారం వెపి నాపి సెక్టార్ పరిధిలోనిగిలకపాడు సచి వాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో సెక్టార్ సూపర్‌వైజర్ సునంధ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొని తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల చేకూరే ప్రయోజనాలను గర్భవతులు, బాలింతలకుతెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో యంఎల్‌హెచ్‌పి లక్ష్మీప్రి య, ఆరోగ్యకార్యకర్త జి. శ్రీలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుమతమ్మ, అంకమ్మ, రత్నమ్మ, యశోద, సుభాషిణి తదితరులున్నారు.

## నవాబుపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



నవాబుపేట(రాపూరు), ఆగష్టు)5ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని నవాబుపేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారంతల్లిపాల వారో త్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులకు, బాలింతలకుతల్లిపాల అవశ్యకతను అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించారు. ప్రతి తల్లి తప్పని సరిగా బిడ్డకు పుట్టిన నాటి నుండి6 నెలల వరకు తల్లిపాలను తాపించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బొక్కిసం సుభాషిణి, యం.ఆదిలక్ష్మీ, పి. ఉమాదేవి, పి.పద్మ, తదితరులున్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

..................................

కలువాయి ఆగష్టు 5 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్స వాలు అవగాహనపై ర్యాలీ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్, రాజేశ్వరీ, పద్మ సిబ్బంది సోమవారం ప్రారంభించారు. స్దానిక తహసిల్దారు కార్యాలయం ఆవరణంలో తల్లిపాల వారోత్స వాల ఆవశ్యకతను గురించి వివరించారు. ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు వెంకటేశ్వరరావు, ఎంఇఒ 2 శేషగిరిరావు, టి .రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు సిబ్బంది పాల్గోన్నారు.

======================

## పెరమళ్ళపాడులో వరి పంటను పరిశీలించిన ఏఓ



**చేజర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త** చేజర్ల మండలం పెరమళ్ళపాడు గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఏడగారు వరింటపను సోమవారం మండల వ్యవసాయశాఖాధికారి శశిదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటకు ఎర్ర నల్లి తెగులు ఆశించడంతో నివారణకు రైతులు ఓబె రాన్ మందు ఒక ఏకరాకి 100 ఎంఎల్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే మండలంలో వరిపైరు సాగు చేస్తున్న రైతులు కూడా ఎర్రనల్లికి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఏఇఒ వెంకటేశ్వర్లు, ఇఎఎలు రైతులు పాల్గొన్నారు.

## వయనాడ్ బాధితులకు విరాళాలు సేకరణ చేపట్టిన సిపియం




కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త కేరళలో ఇటీవల అతివృష్టి వల్ల భారీ వర్షాలకు ఎంతో మంది మృతి చెందడం, కొండ చెరియలు విరిగి ఆస్తి నష్టం సంభ వించడంతో ఎంతో మంది నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని సిపియం నేతలు తెలిపారు. సోమవారం వయనాడ్ బాధితుల సహాయార్థం సిపియం నేతలు విరాళాల సేకరణ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మేధావులు, ఉద్యోగులు, ప్రజలు వారిని ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, జి.కృష్ణయ్య, కె.చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానేసిన విద్యార్థులకు - ఓపన్ స్కూల్ ద్వారా విద్య




**కొడవలూరు ఆగష్టు5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా మానివేసిన విద్యార్థులకు ఓపన్ స్కూల్ ద్వారా విద్య అందించడం జరుగుతుందని మండల ఎంపీడీవో పద్యున్న కుమార్ తెలిపారు. కొడవలూరు మండలంలోని మండల విద్యా కార్యాలయం నందు సోమవారం మండల విద్యాశాఖాదికారి వసంతకుమారి మరియు అంకయ్య మండల విద్యా శాఖాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ప్రద్యూన్న కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ( దూర విద్యా విధానం) ద్వారా పదోవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపన్ స్కూల్ ద్వారా 15 సంవత్సరాలు నిండి బడి మధ్యలో మానేసిన విద్యార్థులు చదువుకొనుటకు గాను జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, నార్తరాజుపాళెం నందు సెంటర్ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్తరాజుపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, వెలుగు ఎపియం రుక్మిణి, ఐసిడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, మండల రీసోర్స్ కోఆర్డినేటర్ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సర్టిఫికెట్లతో హాజరు కావాలి



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సదరం ఆరోగ్య పరీక్షా కేంద్రానికి వచ్చే రోగులు వారికి సంబంధించిన నిర్ణీత ధృవపత్రాలు, సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆర్థోఫిజీషియన్ డాక్టర్ అమృత తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన సదరం ఆరోగ్య క్యాంపుకు 22 మంది రోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఆరోగ్య పరమైన విషయాలపై నిశిత పరిశీలన చేపట్టారు. ఫిజియోథెరపిస్ట్ కిషోర్, తదితరులు ఉన్నారు.

## మాజీ జర్నలిస్ట్ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం



**రాపూరు, ఆగష్టు5ప్రభాతవార్త** రాపూరులో గత నెలలో మృతి చెందిన మాజీ ఏలక్ట్రానిక్ టీవి రిపోర్టర్ బిన్నీ మియాన్ కుటుంబానికిసోమవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు ఆర్థిక సాయం ఆందజేశారు. గతంలో సాక్షీ, హెచ్ .యం. టీవి లో రాపూరు రిపోర్టర్‌గా పనిచేసిన బిన్నీ మియాన్ (36), కోద్ది రోజుల క్రింతం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడిది పేద కుటుంబం కావడంతో పాటు 5 సంవత్సరాల వున్న చిన్న పాప వుండటంతో వారి కుటుంబాన్నిఆదుకునేందుకు రాపూరులో వున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మరి కోంత మంది దాతలసహకారంతో వారి కుటుంబసభ్యులకు రూ.1లక్ష ఆర్థిక సాయాన్ని ఆందజేశారు. ఈ మేరకు మృతుని కుమార్తెపేరున ఆర్థిక సాయాన్ని పోస్టాఫిసులులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను మృతుని కుమార్తెకు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా రిపోర్టర్‌లు వున్నారు.

## బిడ్డకు తల్లిపాలే బలవర్ధకమైన ఆహారం



తెగచర్ల(రాపూరు), ఆగష్టు5ప్రభాతవార్త పుట్టిన బిడ్డకు తల్లిపాలే బలవర్ధకమైన ఆహరమని గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీతెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో బాగంగా సోమవారం సెక్టార్ పరిధిలోని తెగచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో ఆమెగర్భ వతులకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన నాటి నుండి 6 నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డ అరోగ్యంగా వుంటాడని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భవతులు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు క్యాత్యాయని, అక్కమ్మ, దోరసానమ్మ, వెంకటరమణమ్మ, ఆరోగ్య కార్యకర్త, ఆశా, పలువురు గర్భవతులు, బాలింతలు వున్నారు.

## తల్లిపాలు వారోత్సవాలు



ఉదయగిరి, ఆగష్టు 5, ప్రభాతవార్త: ఉదయగిరి మండలంలోని వెంగళరావు నగర్ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోతసవాలను అంగన్వాడి సూపర్వైజర్ తేజస్విని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పసిబిడ్డలకు తల్లిపాలు ఎంత అవసరమా వారికి వివరించారు. తల్లిపాల నుండి పిల్లలకు ఎంతో విలువైన పోషకాలు అభిస్తాయని మరి ఏ పద్ధతుల ద్వారా కూడా తల్లిపాలలో ఉన్నని పోషకాలు పిల్లలకు దొరకమని తెలియపరిచారు. పసిబిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుదలలో ఎలాంటి లోపాలు లేకుండా వ్యాధి నిరోధ శక్తిని బలంగా పొంది ఉండాలంటే తల్లిపాలను అందించడం ఒక్కటే ఉత్తమమైన మార్గమని అన్నారు. అందుకు తల్లులు తమ దినచర్యలో తీసుకునే ఆహారంలో ఎక్కువ ప్రోటీన్లు ఉండే విధంగా ఆకుకూరలు గుడ్లు, చేపలు లాంటివి తీసుకోవాలని తద్వారా బలమైన ప్రోటీన్లను బిడ్డలకు అందించటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కార్యక్రమాలను సద్వినియాగం చేసుకొని బిడ్డలను ఆరోగ్యవంతంగా చూడాలని ఆశా వర్కర్లు సమన్వయం చేసుకుంటూ పసిపిల్లల ఆరోగ్యం మీద దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కారానికి చర్యలు





**నెల్లూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త** ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి లవన్న ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన అర్జీదారులు తమ తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ లవన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. నిర్దేశిత సమయంలోగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సరైన పరిష్కారం చూపకుండా అర్జీలను మూసివేయడం తగదన్నారు. అర్జీలను మొక్కుబడిగా కాకుండా సమస్య మూలాల్లోకి వెళ్లి పరిశీలించి తిరిగి ఆయా సమస్యలు పునరావృతం కాకుండా ఉండే విధమైన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నఉండి డిఆర్‌ఓతో పాటు జడ్పి సిఇఒ కన్నమనాయుడు, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి అర్జీలు స్వీకరించారు.

## సాగునీటి కాలువలలో పూడికతీత పనులు వెంటనే ప్రారంభించాలని బిజేపి డిమాండ్



నెల్లూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాత వార్త బిజేప నమామీగంగే రాష్ట్ర కన్వీ నర్ మిడతల రమేష్ నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో డిఆర్‌ఓ లవ న్నకు పంట కాలువలపై వినతిపత్రం సమర్పించారు. జలవనరుల శాఖ అధికారులు సంవత్సరానికి రూ. 20 కోట్లు వ్యయం చేస్తున్న పంట కాలు వలలో పూడిక అలాగే ఉంటుంది. నిధులు దుర్వినియోగం అవుతున్నాయా తప్ప చివరి అయకట్టుకు నీరందే పరిస్థితి జిల్లాలో లేవు. నెల్లూరు జిల్లాలో మేజర్ - మైనర్ చెరువులు 1100 ఉండగా ఆ చెరువుల నుండి సాగునీటి పంట కాలువల ద్వారా చివరి వరకు నీరు ప్రవహించే పరిస్థితులు లేవు. అయ్యేబి సమావేశాలలో నీరు విడుదల తేదీలు నిర్ణయించిన తర్వాత నీరు వదిలే సమయంలో కాలువలలో పూడికతీత పనుల ప్రారంభిస్తున్నారు. మట్టిని తీసే సమయంలో నీరు ప్రవాహం వలన పూడిక తీయలేకపోతున్నారు. నెల్లూరు జిల్లాలో సోమశిల కండలేరు డ్యామ్లలో నీటి వనరులు లేవు. ఈ సమయంలో పంట కాలువలలో మట్టిని తొలగించినట్లయితే నీటి దుర్వినియోగం లేకుండా చివరి ఆయకట్టుకు నిరందించేందుకు వీలు పడుతుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, కంచర్ల నారాయణ యాదవ్, ఎం. రత్నం నాయుడు, ఏ నాగేంద్ర సింగ్, కేశవ, మునిసురేష్, భాస్కర్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త** గతంలో ఉన్న వైఎస్ఆర్ ప్రభుత్వం 117 జిఓను తీసుకొని వచ్చి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతుల విద్యార్థులను 3 కి.మీ దూరంలో ఉన్న హైస్కూలులో కలిపారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షు లు ఎస్. మల్లి తెలిపారు. పిల్లల తల్లిదండ్రుల తోటి ధర్నా నిర్వహించి ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక పాఠశాలలను 30 లక్షల రూపాయిలు పెట్టి అన్ని వసతులు కల్పించి ప్రాథమిక పాఠశాలల్లో నలుగురు, ఐదుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. కోట్ల రూపాయిల వృథా చేసి ప్రాథమిక పాఠశాలల పిల్లలకు హైస్కూలులో కలపడం వలన దూర ప్రాంతాలకు చిన్న పిల్లలను పంపించలేక ప్రైవేటు పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించారని తెలిపారు. ఈ విధంగా విద్యను నాశనం చే సారని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను మూడు కిమీ పంపించలేక ఇబ్బందులు పడ్డారని తెలి పారు. జగన్ సైకో మనస్థత్వం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. ఇప్ప టి ప్రభుత్వం అయినా వెంటనే జిఓను రద్దు చేసి హైస్కూలులో కలిపి విద్యార్థులను విద్యాబుద్ధులు నేర్పిం చాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభు త్వం వైసిపి ప్రభుత్వ బాటలో నడిస్తే కష్టాల తప్పవన్నారు. కె. కోటయ్య, శ్రీనివాసులు, సత్యవతమ్మ, జరుగుమల్లి విజయరత్నం, నారుబోయిన లక్ష్మి నర్సు, ఎన్.భాస్కర్, ఎన్‌జనార్ధన్, దాసు అనేక మంది పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం




**జలదంకి, ఆగష్ట్5, ప్రభాతవార్త:** తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు వంటేరు జయచంద్రారెడ్డి అన్నారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక ఎస్‌టి అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్స వాలు జరిగాయి. బ్రాహ్మణక్రాక సెక్టార్‌పరిదిలో జరిగిన ఈవారోత్స వాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిపాల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. మహిళల్లో అవగాహన కల్పించేందుకు ఈఉత్స వాల పేరిట ప్రభుత్వం, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామాలలో ప్రత్యేక అవగామనా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం మంచి పరిణామ మన్నారు. సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతు తల్లిపాలు రోజుకు ఎన్నిసార్లు పట్టించాలి, బిడ్డకు పాలివ్వడంలో తల్లి, బిడ్డకుకలిగే ప్రయోజనాలు, ఎలాంటి ఆహారం తీసుకోవాలి తదితర విషయాలను కూలకుషంగ వివరించారు. సూపర్‌వైజర్ అరుణ మాట్లాడుతు బిడ్డ జన్మించిన అనంతరం అరగంటలోపల ముర్రుబాలు పట్టించాలన్నారు. ఇవి శిశువుకు రోగనిరోదక శక్తిని పెంచడంతోపాటు సమతుల ఆహారం అందడం బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగ లభిస్తాయని వివరించారు. ఈకార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని పలుగ్రామాల అంగన్‌వాడికార్యకర్తలు పద్మ, శేష మ్మ, శ్రీదేవి, జ్యోతి, కృష్ణవేణి, కళ్యాణి, విజయ లక్ష్మి, వసంత, కవిత, సుక న్య, రాజ్యలక్ష్మి, వాణి, దుర్గమ్మ, శ్రీలత, సుబరత్నమ్మ, సునీతనాగవేణి, నాగరాజలతో బాలింతలు, గర్భవతులు, ఆయాలు పాల్గొన్నారు.

## కావలి తహశీల్దార్‌గా శ్రావణ్‌కుమార్



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** : కావలి నూతన తహశీల్దార్‌గా పి.శ్రావణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నాయుడుపేట డిప్యూటీ తహశీల్దార్‌గా, నెల్లూరు కలెక్టరేట్‌లో సెక్షన్ తహ శీల్దార్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన కావలి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిర్విఘ్నంగా ప్రజలందరికి చేరవేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ఆశయమని తెలిపారు.

## వెంకటాచలం తహశీల్దార్‌గా ఎన్ శ్రీనివాసులు భాధ్యతలు



**వెంకటాచలం ఆగస్టు 5 ప్రభాతవార్త** వెంకటాచలం తహశీల్దార్‌గా ఎన్ శ్రీని వాస్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు.వెంకటాచలంలో పని చేస్తున్న తహశీల్దార్ పూర్ణచంద్రరావు బదీలీ కావడంతో వెంకటాచలం తహశీల్దార్‌గా నాగినేని శ్రీనివాస్‌ను నియమించారు.వెంకటాచలం తహశీల్దార్ కార్యల యంలో తహశీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం అయన మాట్లడుతూ వెంకటాచలం మండలంలోని రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎలక్షన్ డిటీ మురళీ,ఆర్ఐ రవి కుమార్ విఆర్వోలు తహశీల్దార్‌కు శుభాంక్షాంక్షలు తెలిపారు.

## భాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్



**జలదంకి,ఆగస్ట్5,ప్రభాతవార్తః** జలదంకి తహశీల్దార్ పసుపులేటి హేమం త్‌కుమార్ సోమవారం భాధ్యతలు చేపట్టారు.గత రెండురోజులక్రితం జిల్లా కలెక్టర్ ఓ రాజ ఈమేరకు ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా డిప్యూ టి తహశీల్దార్ భరత్,కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దార్‌ను కలిసి అభినందనలు తెలియ జేశారు.అలాగే మండల తెలుగుదేశంపార్టీ అధ్య క్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి,సీనియర్ నాయకులు వంటేరు జయ చంద్రారెడ్డి,మునగాల తిరుమలరెడ్డి,జనసేన నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య పలువురు నేతలు తహశీల్దార్‌ను కలిసి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు మండలంలో భూసమస్యల పరిష్కారానికి కృసిచేస్తానని అన్నారు.ఏగ్రామంలోనైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## తహసీల్దార్‌గా నిర్మలానంద బాబా బాధ్యతల స్వీకరణ



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరు మండల నూతన తహసీ ల్దార్‌గా నిర్మలానంద బాబా సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఎ న్నికల బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లాలో పనిచేసి అనంతరం ప్రభు త్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా కోవూరు మండల తహసీ ల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ అధికారులు, సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారుల సహకారంతో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గతంలో ఈ మండలంలో సీఎస్‌డీటీగా పనిచేసిన అనుభవం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనను తహసీల్దార్ కార్యాలయ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏలు శాలు వా, బొకేలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, రవికు మార్, ఆర్ఐ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్లు కిరణ్, సుధా, జూనియర్ అసిస్టెంట్ వేమయ్య, మండల సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏలు ఉన్నారు.

## తహసీల్దార్‌గా ఎం. శ్యామసుందర రాజు బాధ్యతల స్వీకరణ



**రాపూరు,ఆగస్టు5ప్రభాతవార్త** రాపూరు మండల నూతన తహశిల్దార్‌గా యం. శ్యామసుందర రాజు సోమ వారం బా ధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయనను డిప్యూటీ తహశిల్ధార్‌లు సురేఖ,సునీల్,మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ సతీష్‌లు కలిసిశాలువాకప్పి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులు,ఇతర సిబ్బంది తహశిల్ధార్‌నుమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తహశిల్ధార్ శ్యామసుందర్ రాజు మా ట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులుతలెత్తకుండా గ్రామాలలో విద్యార్ధులు,ప్రజలకు కావలసిని వివిధ పత్రాలను త్వరితగతిన మంజూరు చేయాలని సిబ్బందికి చూసించారు. ఈ కార్యక్రమంలో పలువురు విఆర్ఓలు,గ్రామ సచివాలయ సర్వేయర్‌లు,కార్యలయ సిబ్బంది వున్నారు.

## పొదలకూరు నూతన తహశీల్దారుగా సారంగపాణి



**పొదలకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త** పొదలకూరు నూతన తహశీల్దారుగా మలిశెట్టి సారంగపాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తిరుపతి జిల్లా వాకాడు మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు సత్వరమే సేవలందిస్తానన్నారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మార్వోగా లాజరస్ బాధ్యతలు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 5, ప్రభా తవార్త** రూరల్ నూతన ఎమ్మార్వోగా లాజరస్ సోమవారం బాధ్యతలు చేప ట్టారు. ఇటీవల బదిలీలో జరిగిన భా గంగా ఆయన నెల్లూరు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో లాజరస్ మా ట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందు బాటులో ఉంటానని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్ఐ వెంకటేష్, వీఆర్వోలు డివి రమణయ్య, గున్నయ్య, ఎమ్మార్వోకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉలవపాడు తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన లావణ్య



ఉలవపాడు, ఆగస్టు 5, ప్రభాతవార్త ఉలవపాడు నూతన తహశీల్దార్‌గా వి.లావణ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లో పనిచేసిన ఆమె బది లీపై ఉలవపాడు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహారిస్తే వారిపై కఠినంగా వ్యవహారించడం జరుగుతుందన్నారు. సిబ్బంది సైతం విధి నిర్వహణలో బాధ్యతగా పని చేయాలని ఆమె సూచించారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య, సీనియర్ అసిస్టెంట్ రామ్మూర్తి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## కొత్త తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య బాధ్యతలు స్వీకరణ



**మనుబోలు, ఆగస్టు 5, ప్రభాతవార్త** మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమ వారం నూతన తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య బాధ్యతలు స్వీకరించారు. 2024 ఎన్నికల సమయంలో ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ గుంటూరు జిలా కు బదిలీ చేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి చిరంజీవి వచ్చి ఇక్కడ మూడు నెలలు పాటు ఎన్నికల డ్యూటీలో భాగంగా తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ ప్రయత్నంలో ఇందుకూరుపేట మండలం నుండి సీహెచ్ సుబ్బయ్య సోమవారం పూర్తిగా రెగ్యులర్ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా సుబ్బయ్య మీడియాకు చెప్పారు. తహశీల్దార్ కార్యాలయంలో ముందుగా డిప్యూటీ తహశీల్దార్ శివ, సర్వేయర్ శ్రీనివాసులు తహశీల్దార్‌కు సాధారణ స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి కొత్త తహశీల్దార్ సుబ్బయ్యకు రెవెన్యూ సిబ్బందిని పరిచయం చేశారు.

## ఎమ్మెల్యే కావ్యను మర్యాదపూర్వకంగా కలిసిన అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ రాయపాటి



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని కావలి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ రాయపాటి జగ జ్జీవన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలి సి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ట్రెజరీకి సం బంధించిన పలు విషయాలు రాయపాటి జగజ్జీవన్‌ను అడిగి తెలుసుకున్నారు .ప్రజలకు సంబంధించిన సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలని, ట్రెజరీకి వచ్చే ఉద్యోగులకు కానీ ముఖ్యంగా పెన్షనర్స్‌కు కానీ ఎటువంటి ఇబ్బందులు పడకుండా సకాలంలో వారికి రావాల్సిన అన్ని నిధులు త్వరితగతిన విడుదల చేయాలని ఎటిఓలకు ఎమ్మెల్యే కావ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు దిలీప్ రాయపాటి, ఎమ్మార్పీఎస్ నాయకులు మందా వెంకటేశ్వర్లు, ఒ.సుధాకర్‌రావు, విశ్రాంత తహశీల్దార్ సిరాజ్ మొగల్, ట్రెజరి సిబ్బంది మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోనలో 19న లక్ష తులసీ దళార్చన..కుంకుమార్చన



**పెంచలకోన(రాపూరు),ఆగష్టు5ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసి భక్తుల ఇలవేల్పుగా,ఆరాధ్యదైవముగా వెలుగొందుతున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి వార్షికముగా లోకకళ్యాణం కోరకు ఆగష్టు నెల 19వ తేదిన శ్రావణ పూర్ణిమ సందర్భంగా లక్ష తులసీ దళార్చన,ఆదిలక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆలయ ఉప కమీషనర్ కె.విజయసాగర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గోనదలచి నభక్తులు రూ.1000 చెల్లించి తగు రసీదు పోందాలని కోరారు. పూజకు హాజరయ్యే వారు సాంప్రదాయ దుస్తులు దరించి పూజలో పాల్గోనాలని కోరారు. ఈ లక్ష తులసీ దళార్చన, కుంకుమార్చన అనంతరం సాయంత్రం 6 గంటలకుబంగారు గరుడవాహన సేవ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీవార్లకు అత్యంత ప్రీతిప్రాతమైన తులసీ దళములతో శ్రద్ధా,భక్తితో పూజించుట ద్వారా స్వామి వారు సంతృప్తుడై సకల శుభాలను ఇస్తాడని,కుంకుమార్చన చేయడం ద్వారా ఆధిలక్ష్మీ అమ్మవారి అనుగ్రహంతో స్త్రీలు దీర్ఘసుమంగుళులగుదరని ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. ఈ సేవలలో పాల్గోన దలచిన భక్తులు దేవస్థానం కార్యలయంలో సంప్రదించాలన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర స్వచ్ఛందసేవా సంస్థలకు,గవర్నర్ సెక్రటరీ పిలుపు



**ఉదయగిరి,ఆగష్టు 5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య సభ్యులు ,రాజ్ భవన్ లోని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సెక్రటరీ,డాక్టర్ ఎం.హరి జవహర్లాల్,ఐఏఎస్ గారిని కలి సిన వేళ సంస్థల ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ,స్వచ్ఛంద సేవా సంస్థలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుప డాలని,అలాగే రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్స హించేలా,కృషిచేసి,యువత,పర్యావరణ పరిరక్షణకు,సేద్రియ వ్యవసాయం వైపు యువత పాటుపడాలని కోరారు.ఆయన కలిసిన వారిలో రాష్ట్ర స్వచ్ఛం సేవా సంస్థల సమాఖ్య సెక్రటరీ అధ్యక్షులు పివి రమణయ్య,రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల సమాఖ్య సెక్రటరీ పి.ప్రకాష్,రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అడ్వైజర్,మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



**నెల్లూరు,ఆగస్టు5 ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ ఆద్వర్యంలో గతకొద్ది రోజులుగా నిర్వహిస్తున ్న పార్టీ క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అటురాష్ట్రంలోనూ ఇటు జిల్లాలోను విశేషస్పందన లభిస్తుందని జన సేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర పర్యవేక్షకుల గునుకుల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం నగరం లోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో సభ్యత్వ నమెదు చిరవ రోజు సదర్భంగా నిర్వహించిన కార్యక్రమాలో ఆయన పాల్గొని నూతన సభ్యులకు సభ్యత్వాలను అదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ ఉందనటానికి సమ సభ్యత్వనమెదులే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. తమ పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌పై విపరీతమైన నమ్మకంతో అఖండ మెజారిటీని అందించారని అలాగే గత సంవత్సరం ఆరులక్షల యాభైవేల సభ్యత్వ నమోదు ఉన్న తమ పార్టీ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల మైలురాయిని అందుకోవటం సంతోషంగాఉందన్నారు. అలాగే జిల్లాలో గతంలో 9500 ఉన్న సభ్యత్వాలు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిది వేములపాటి అజయ్‌కుమార్ సారధ్యంలో ఇప్పటికే 30వేల మైలు రాయిని దాటిందని, దీంతో జిల్లాలో తమ పార్టీ బలోపేతమైందన్నారు. అలాగే పార్టీ జిల్లా ప్రధాన కార్యా లయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహకాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. తమ అధినేత పాలలను రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే జనసేన పార్టీ పేద ప్రజల పక్షాన ఎప్పుడు ఉంటుందని, గత ప్రభుత్వ హయాంలో నమోదైన దొంగ కేసులపై తమ లీగల్‌సెల్ తో చర్చలు జరుపుతున్నామన్నారు. అందరికి సత్వర న్యాయం జరిగిలే చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సభ్యత్వ నమెదును విజయవంతం చేసిన అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అలేఖ్, హరి, మౌనేష్, కేవిఆర్, పేరయ్య,హేమచంద్ర, ప్రశాంత్‌గౌడ్,వినోద్, షాజహాన్, బాలు, బన్నీ, వర, కాషిఫ్, సాయి, షారు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు తహశీల్దార్‌గా లక్ష్మినారాయణ



అల్లూరు, ,ఆగష్టు5ప్రభాతవార్తనూతన తహశీల్దార్‌గా లక్ష్మినారాయణ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు మండలంలోని ప్రజలు రెవెన్యూ సమస్యలపై స్వయంగా సంప్రదిం చవచ్చని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని కోరారు. గతంలో పనిచేసిన తహశీల్దార్ దుర్గేశ్వరరావు పల్నాడు జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతన తహశీల్దార్ లక్ష్మినారాయణను సిబ్బంది ఘనంగా ఆహ్వానించారు.

## రాపూరు తహశిల్దార్‌కు టిడిపి నేతల సన్మానం



**రాపూరు,ఆగష్టు5 ప్రభాతవార్త** రాపూరు తహశిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన యం.శ్యామసుందర్ రాజును సోమవారం రాపూరు మండలతెలుగుదేశం పార్టీ నా యకులు సన్మానించారు. తహశి ల్దార్ కార్యలయంలో తహశిల్దా ర్‌కు శాలువాకప్పి అభినందన లు తెలిపారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి త్వరితగ˘తిన చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగాతహశిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,నాయకులు బత్తిన శ్రీహరి రెడ్డి,గంగిరెడ్డి క్రిష్ణా రెడ్డి,ఆవుల పెంచలనర్స య్య,పుల్లయ్య,చంద్రా,మదిరా యల్లయ్య, రమణయ్య తదితరులున్నారు.

## చేజర్ల తహసిల్దారుగా ఏ.వి రమణారావు



**చేజర్ల ఆగష్టు 5 ప్రభాతవార్త** చేజర్ల మండలం నూతన తహసిల్దారుగా ఏ.వి రమణారావు సోమవారం స్థానికి తహసిల్దారు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బదలీలలో భాగంగా గుంటూరు జిల్లా నుండి చేజర్లకు ఆయన రావడం జరిగింది. ఇక్కడ తహసిల్దారుగా పనిచేస్తున్న గోపికృష్ణా బదలీపై గుంటూరు జిల్లాకు వెళ్ళడం జరిగింది. తహసిల్దారు ఏ.వి రమణరావుకు రెవిన్యూ అధికారులు ,సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## అదాని వరల్డ్ స్కూల్‌లో ఘనంగా భాషా వారోత్సవాలు



**ముత్తుకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్‌లో సోమవారం భాషా వారోత్సవాలు అంగ రంగ వైభవంగా మొదలైనాయి. ఈ ఉత్స వాలు వారం రోజుల పాటు నిర్వహించను న్నారు. ఇందులో భాగంగా మొ దటి రోజు అదాని వరల్డ్ స్కూల్, అదాని సైనిక్ స్కూ ల్ ప్రధానో పాధ్యా యులు సత్యనారాయణ సిరియాల జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మంను ప్రారంభించారు. అకాడమిక్ హెడ్ వారోత్సవాలు బ్యానర్‌ని ఆవిష్కరించారు. సైనిక్ విద్యార్థులు ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు ఆంగ్లభాషలో హిందీలోనూ రోల్ ప్లే నిర్వహించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్ల భాషా సంబంధిత నృత్యాలు చేసి అలరించారు. విద్యార్థులు త్రిభాషా సూత్రంతో మూడు భాషల్లోను మాతృభాష గొప్పదనాన్ని వర్ణిస్తూ మాట్లాడుతూ పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మాతృభాషను మరవొద్దు అన్య భాషలు విడవొద్దు. ప్రపంచంలో ఎక్కడకి వెళ్లిన మాట్లాడాలి అంటే భాష పై పట్టు ఉండాలి, అందుకు మన దేశంలో త్రిభాషా సూత్రాన్ని అమలు చేసారని తద్వారా విద్యార్థులు భాష పై పట్టు సాధించి విజయలు సాధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకడమిక్ ఇంచార్జి రాబిన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం ప్రతి విద్యార్థి ప్రాంతీయ భాష పై అవగాహనతో కూడిన విద్య అమలు చేయాలని తెలిపిన విధంగా ఈ రోజు మా పాఠశాలలో ఈ భాషా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆంగ్ల, హిందీ, తెలుగు భాషోపాధ్యాయులు నిర్వహించిన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సహోపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సిఐటియు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలక్టేట్ ఎదుట ధర్నా



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త** స్కీం వర్కర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏలను అక్రమ తొలగింపులను ఖండిస్తు, కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాకముందే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను వెలుగు వివో ఏలను కొన్ని చోట్ల స్కీం వర్కర్లను తొలగించడానికి నిరసిస్తూ సిఐటియు నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్సి సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా అధ్యక్షులు తిప్పిరెడ్డి ప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ కక్షల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను వెలుగు వివోఏలను అక్రమంగా తొలగించి అధికార పార్టీ కార్యకర్తలను ఈ పోస్టుల్లో పెట్టుకోవాలని చూడడం తెలుగుదేశ ప్రభుత్వానికి సబబు కాదని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరిని ఎటువంటి కారణాలు లేకుండా తొలగిస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను రెండు లక్షల రూపాయిలకు, వివోఏ పోస్టులను లక్ష రూపాయిలకు ఈ విధంగా అమ్ముకోవాలని తెలుగుదేశం చూడడం సిగ్గు చేటని తెలిపారు. అనంతరం అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహానా బేగం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఖాధర్ బాష మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్కీం వర్కర్లకు చిరుద్యోగులకు బాసటగా నిలుస్తామని హామీ ఇచ్చారని చివరికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం సమంజసం కాదని తెలిపారు. స్థానిక అధికార పార్టీ నాయకులు చేసే దౌర్జన్యాలకు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు బాధ్యత వహించవల్సి వస్తుందని కావున వారిని కట్టడి చేసి ఫీల్డ్ అసిస్టెంట్లు, స్కీమ్ వర్కర్లు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె. పెంచల నరసయ్య, విజయలక్ష్మి, అన్వర్, జి. నాగేశ్వరరావు, కొండా ప్రసాద్, కె. సురేష్, గోగుల శ్రీనివాసులు, అత్తిమూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన అవసరం



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త** : మారుతున్న కాలానికి అనుగుణంగ వ్యవసాయంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని గునుపాటి ఫౌండర్ సీఈవో గునుపాటి భూపేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో ఉన్న కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా యువతీ యువకులకు అగ్రిపెన్యూర్, తదితర అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో జరుగుతున్న నూతన మార్పులు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎఫ్ఈవోల ద్వారా చేస్తున్న పలు విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో వస్తున్న వినూత్న మార్పులపై యువతకు ఏ విధమైన మెళుకువలు నేర్పిస్తే అభివృద్ధి పథంలో పయనించవచ్చో అనే విషయాలను కూడా ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలి.. రా మెటీరియల్ ఎలా తీసుకురావాలి.. డిజిటల్ మార్కెటింగ్ ఏ విధంగా చేసుకోవాలి.. వీటితో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు, సబ్సిడీ తదితర అంశాలపై సదస్సులో పాల్గొన్న యువతీ యువకులకు అవగాహన కల్పించారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యువకేంద్రం ఎఫ్ఈవో సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బెజవాడ గోపాల్‌రెడ్డి జయంతి



**బుచ్చి ఆగష్టు 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని కాంగ్రెస్‌నాయకులు సోమవారం ఘనంగా ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ బెజ వాడ గోపాల్‌రెడ్డి జయంతి వేడుకలు నిర్వ హించారు.పార్కు వద్ద బెజవాడ గోపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతు జిల్లా కాంగ్రె స్‌పార్టీ అద్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాలతో ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసిన బెజవాడ గోపా ల్‌రెడ్డి లాంటి మహానీయులు బుచ్చిరెడ్డిపాళెం వారు కావడం మాఅదృష్టమని వారు కొనియాడారు .ఈకా ర్యక్రమంలో కాంగ్రెస్ బుచ్చి మండలాద్యక్షులు కిషోర్,మైనార్టీ నాయకులు నాయబ్, దళితనాయకులు వెంకటస్వామి, రామయ్య, ఆత్మకూరు వెంకటేశ్వర్లు,పొంగులూరు విక్రమ్, తదితరులు పాల్గోన్నారు.

## కళాశాలలను ఆకస్మికంగా తనిఖీచేసిన విఎస్‌యూ వెస్‌ఛాన్సిలర్



**నెల్లూరు,ఆగస్టు5 ప్రభాతవార్త-విద్య** జిల్లాలోని డిగ్రీ , పిజీ కళాశా లలను విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ ఎస్.విజ యభాస్కరరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. సంజీవిని డిగ్రీ కళాశాలలతోపాటూ నగరంలోని రావూస్‌డిగ్రీ కళాశాల, రావూస్ కంప్యూ టర్స్ సైన్స్ కళాశాల, జగన్స్ డిగ్రీ కళాశాలలను తనిఖీచేసి పారిశు ద్యం, లా బ్బ్స్, విద్యార్ధులకు అందిస్తున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల పనితీరు, ఇంటర్నల్ పరీక్షల నిర్వాహణ,సిలబస్ తదితర అంశాలను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.

విద్యార్ధులకు విద్యాబుద్దులు నేర్పించే కళాశాలలు సమాజ నిర్మాణం కోసం పనిచేయ్యాలని హితవు పలికారు. కళాశాలల్లో ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలన్నారు. పని తీరు మెరుగుపరుచుకోకపోతే కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో యూనివర్శిటీ డీన్ డాక్టర్ ఎం. హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.